పోరాడు ! ప్రజల హక్కులకై పోరాడుదాం !! సాధించు !!!

# SIRCILLA CITIZEN WELFARE ASSOCIATION

H.No. 5-6-33, siddulawada, SIRCILLA - 505 301, Dist : Rajanna Sircilla. T.G.

# సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి

స్వచ్ఛంద సంస్థ (రి.నెం. 942/2004)

E-mail biyyamkarsrinivas9@gmail.com

President : **BIYYAMKAR SRINIVAS** Cell : 9866795444

ఇమెయిల్ ద్వారా secy-tgerc@telanagana.gov.in

తేది:08/01/2026

**శ్రీయుత గౌరవనీయులైన కమీషన్ కార్యదర్శి,**
**తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి, హైదరాబాద్ గారికి**

ఆర్యా,

విషయము :- తేది: 04.03.2026 రోజున తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కమీషన్ వారు సహకార విద్యుత్ సరఫరా సంఘం లి., సిరిసిల్లలో నిర్వహిస్తున్న "బహిరంగ విచారణ" లో బియ్యంకార్ శ్రీనివాస్ యొక్క వినతులకు సంబంధించిన సమాచారం గురించి.

-----

పై విషయమును పురస్కరించుకొని తమరితో మనవి చేయునది ఏమనగా,

1) తేది: 21.02.2024 నాడు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కమీషన్ కార్యదర్శి గారు తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఎనర్జీ డిపార్ట్‌మెంట్, హైదరాబాద్ గారికి Lr.No. TSERC/Secy/Tariff/F.No.E-500730/ D.No.139/24, Dt: 21.02.2024 ద్వారా సెస్ సంస్థను TGNPDCL లో విలీనం చేయాలని లేఖ ఇచ్చినారు. కానీ ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకో లేదు. కావున ఇట్టి విలీనం గురించి వివరణ ఇవ్వగలరు.

2) తేది: 29.04.2025 నాటి REVISED AGGREGATE REVENUE REQUIREMENT/EXPECTED REVENUE FROM CHARGES FOR FY 2025-26 FOR THE CO.OP. ELECTRICITY SUPPLY SOCIETY LTD., SIRCILLA (CESS) వారికి ఇచ్చిన బుక్‌లెట్‌లో పేజి నెంబర్ 43లోని Appendix Commission Directivesను అనుసరించి 8వ అంశం ప్రకారం సెస్ సంస్థలో ఇంత వరకు ESCROW ACCOUNT ను ఏర్పాటు చేయ లేదు. కావున TGNPDCL వారి ద్వార సెస్ సంస్థలో వెంటనే ESCROW ACCOUNT ను ఏర్పాటు చేయాలి. లేని యెడల TGNPDCL కి చెల్లించే HT BILL ను చెల్లించకుండా సెస్ సంస్థ వారు వారికి ఇష్టం వచ్చినట్లు దుబారా ఖర్చులు చేయడం జరుగుతుంది. దీని వలన ఇప్పటి వరకు TGNPDCL కి సెస్ సంస్థ 900 కోట్ల బకాయి పేరుకు పోవడం జరిగింది.

కావున మీరు వెంటనే ఇట్టి బహిరంగ విచారణ కార్యక్రమంలో వెంటనే ESCROW ACCOUNT తీయుటకు సెస్ మేనేజింగ్ డైరెక్టర్ గారికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాము.

BSrinivas

ప్రజల హక్కులకై పోరాడుదాం !! సాధించు !!!

**SIRCILLA CITIZEN WELFARE ASSOCIATION**

H.No. 5-6-33, siddulawada, SIRCILLA - 505 301, Dist : Rajanna Sircilla. T.G.

**సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి**

స్వచ్ఛంద సంస్థ (రి.నెం. 942/2004)

E-mail : biyyamkarsrinivas9@gmail.com

President : **BIYYAMKAR SRINIVAS** Cell : 9866795444



3) తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి వారి లేఖ తేది: 29.09.2025 lR.nO. sECY/eNGG/d.nO.-715 నుండి అనుసరించి సెస్ సంస్థలో ఉన్న SSI Unit కి సంబంధించిన పవర్‌లూంలకు సంబంధించిన 25HP కంటె ఎక్కువ వాడుతున్న బకాయిదారుల నుండి బకాయలు వసూలు చేయడం లేదు మరియు ఇట్టి లేఖ పై సెస్ మేనేజింగ్ డైరెక్టర్ గారు ఇంత వరకు సమాధానం ఇవ్వ లేదు.

కావున ఇట్టి లేఖ పై వివరణ ఇవ్వాలని కోరుతున్నాము.

4) గతంలో నేను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి వారి అనేక సార్లు సెస్ సంస్థ పై ఫిర్యాదులు చేయడం జరిగింది. కాని ఇంత వరకు సెస్ సంస్థ వారు కాని, మీరు కాని ఏలాంటి చర్యలు తీసుకో లేదు.

5) సెస్ సంస్థ విద్యుత్ వినియోగదారులకు TGNPDCL మాదిరిగా నాణ్యమైన విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేయాలి.

Service Consumer No. 27501

తమ విశ్వసనీయ,

భవదీయ,

( బియ్యంకార్ శ్రీనివాస్ )

s/o. మొగులాజి

అధ్యక్షులు

సిరిసిల్ల సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్,

ఇ. నెం. 5-6-33, సిద్ధులవాడ,

సిరిసిల్ల, జిల్లా: రాజన్న సిరిసిల్ల

సెల్: 9866795444